## జిల్లా స్థాయి H&N, SS & SUH సబ్జెక్టు స్పెషలిస్ట్ లతో సమీక్ష సమావేశపు నివేదిక

ది. 22.12.2017 నాడు గుంటూరు లోని మెప్మా ప్రధాన కార్యాలయమందు జరిగిన సమావేశములో H&N, SS & SUH జిల్లా స్థాయి సబ్జెక్టు స్పెషలిస్ట్ లతో మిషన్ డైరెక్టర్ శ్రీ. చిన్న తాతయ్య గారు సమీక్ష నిర్వహించారు. అందలి ఈ క్రింది అంశాలను చర్చించారు.

***హెల్త్& న్యూట్రిషన్***

- మెప్మా సిబ్బంది అందరూ సూచించిన రాజీలేని సూత్రాలను (టార్గెట్ Vs అచీవ్మెంట్, జియో-టాగింగ్, డేటా-అప్డేషన్, పనితీరు విశ్లేషణ మరియు మీ స్థానం ఏమిటి?) ఖచ్చితంగా పాటించాలి. ఎవరైతే వీటిని వరుసగా మూడు నెలలు కనీసం 75% కన్నా తక్కువ స్థాయిలో పాటిస్తారో వారికి నేరుగా MD మెప్మా వారి నుండి మేమో లెటర్ అందుతుంది. కావున ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా ఇచ్చిన పనిని నిర్వర్తించవలెను.
- శిక్షణ పొందిన తరువాత నియమించబడిన హెల్త్ రిసోర్స్ పర్సన్స్ (HRP)(మెప్మా ఆరోగ్య మిత్రలు) లను తక్షణమే ఒక్కొక్కరికి 15 ఎస్.ఎల్.ఎఫ్.లలోని 30 మహిళా ఆరోగ్య సమితు(మాస్)లను కేటాయించాలి.
- ది.06.11.2017 నాడు ఇచ్చిన సర్కులర్ నెం.450/D2/NUHM/2014-15 ప్రకారం మెప్మా ఆరోగ్య మిత్రలు వారికి కేటాయించిన 30 మహిళా ఆరోగ్య సమితుల సమావేశాలు ఏర్పాటుచేసి, పుస్తకాలను వ్రాయాలి. సంబంధిత శాఖలతో సమన్వయ సమావేశమునకు సహకరించి ఆరోగ్య పథకాలను అవసరమైన పేదప్రజలకు వెళ్ళేలా చేయాలి. హెల్త్ క్యాంపు, న్యూట్రి-షాప్ మరియు కిచెన్ అండ్ టెర్రస్ గార్డెన్ లను పర్యవేక్షించేలా చేయాలి. వారిపరిధిలోని రక్తహీనత ఉన్న బాలింతలు, గర్భిణీ స్త్రీలను మరియు పౌష్టికాహార లోపం ఉన్న 0-5 సంవత్సరాల పిల్లలను గుర్తించి బేస్లైన్ డేటా ను తయారు చేసుకోవలెను.
- హెల్త్ రిసోర్స్ పర్సన్స్ పనితీరును ప్రతీరోజు ఆన్లైన్ నందు నమోదు అయ్యేలా తగు జాగ్రత్తలు తీసుకోవలెను. ఆన్లైన్ లో చేయగలిగితేనే వారి సేవలను వినియోగించుకోండి, అదేవిధంగా

పనిచేసిన ప్రతీ HRP కి ప్రతి 15 రోజులకు ఒకసారి గౌరవ వేతనం ఆన్లైన్ లో నమోదయిన పనిని అంచనా వేసి ఇవ్వవలెను. ఈ బాధ్యత జిల్లాలో H&N స్పెషలిస్ట్ లు రాష్ట్ర స్థాయిలో H&N స్పెషలిస్ట్ లు బాధ్యత తీసుకోవలెను.

- న్యూట్రి-షాప్ లు స్కూల్ పరిసర ప్రాంతాలలో ఏర్పాటుచేసిన కొన్ని షాపులు ఆర్థికంగా లాభదాయకంగా లేకపోతే వాటిని దగ్గరలోని మెప్మా సంఘ సభ్యులచే నడపబడుచున్న కిరాణా షాపు లేక ఫాన్సీ షాపులలో "ఇచ్చట పౌష్టిక ఆహార పదార్థాలు అమ్మబడును" అను బోర్డు పెట్టి అక్కడ ఆయా పౌష్టికాహార ఉత్పత్తులను అమ్మకంనకు పెట్టవలెను. వీటితోపాటు మెప్మా బజార్, మధుమేహ వ్యాధి ఆసుపత్రులవద్ద, ఉదయం నడిచే పార్కులు, గ్రౌండ్ ల వద్ద, మరియు అనుకూలమైన ప్రతీ చోటా "మెప్మా పౌష్టికాహార ఉత్పత్తులు" పేరుపై షాపులు పెట్టి వాటిని ఆన్లైన్ నందు నమోదు చేయవలెను.
- ది.13.12.2017 నాడు ఇచ్చిన సర్క్యులర్ నెం. 450/NUHM/D2/2014-15 తేది 12.12.2017 ప్రకారం ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం (MAK) లతో మహిళా ఆరోగ్య సమితులను అనుసంధానం చేయవలెను. జనవరి 1 2018 నాటికి ఏ మాస్ ఏ ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రమునకు అనుసంధానించబడిన నివేదికను MD మెప్మా కు పంపవలెను.
- మహిళా ఆరోగ్య క్లబ్ సమావేశం మునిసిపల్ కమీషనర్ గారి అధ్యక్షతన ICDS-CDPO, MAK- మెడికల్ ఆఫీసర్ (డాక్టర్), హెల్త్ ఆఫీసర్, మునిసిపల్ స్కూల్ ప్రిన్సిపాల్ (హెడ్-మాస్టర్), CMM/TMC, TLF ప్రెసిడెంట్, మాస్ చైర్-పర్సన్స్ మరియు HRPల సమక్షంలో ఏర్పాటుచేసి సంబంధిత మునిసిపాలిటిలోని రక్తహీనత మరియు పౌష్టికాహార లోపముతో బాధపడుతున్న వారిని గుర్తించి శాఖల సమన్వయంతో వారికి తగు చికిత్సను, పౌష్టికాహారాన్ని అందించేలా నిశ్చయించాలి. అర్హులైన అందరూ అంగన్వాడిలలో అందించు బాలామృతం, అన్న అమృత హస్తం, గోరుముద్దలు వంటి పథకాలతో పాటు ఇమ్మ్యునైజేషన్ అందేలా చూడాలి. సంబంధిత నివేదికలను మెప్మా వెబ్సైటులో నమోదు చేయవలెను.

- సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అన్ని జిల్లాల ప్రధాన నగరాలలో "మెప్మా మెగా ఫుడ్ ఫెస్టివల్ 2018" ను సాంప్రదాయ, పౌష్టికాహార వంటకాలతో నిర్వహించవలెను. ఈ ఫుడ్ ఫెస్టివల్ కు ఆయా జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించి సాంప్రదాయ, ఆరోగ్యకర మరియు పౌష్టికాహార వంటకాలను ప్రజలకు చేరువ చేయవలెను.
- కిచెన్ & టెర్రస్ గార్డెన్ లను ప్రతీ సంఘ మహిళా ఇళ్ళలో ప్రోత్సహించి అనుకున్న టార్గెట్ ను చేరుకోవలెను. కేవలం ఫోటో తీసి పెట్టడమే కాకుండా వాటి స్థితిని రాండమ్ గా అంచనా వేయుటకు HRPలను వినియోగించుకోవలెను.
- ప్రతి జిల్లా స్థాయి H&N స్పెషలిస్ట్ మరియు HRP ఒక స్లమ్ ను ఎంపికచేసుకుని దానిని రక్తహీనత మరియు పౌష్టికాహార రహిత స్లమ్ గా మార్చవలెను. ఎంపిక చేసుకున్న స్లమ్ వివరాలను ది.28.12.2017 లోపుగా MD, మెప్మా వారికి పంపవలెను.

మిషన్ డైరెక్టర్ 28/12/2017

మెప్మా